# శారదా వాచకము

ప్రియమైన భర్తగార్కి,

మీరు హోటలు భోజనము పడటంలేదు అని వ్రాసిన ఉత్తరం అందనది. మీకేమిటి, ఏ మొగవానికేనా యీ హోటలు భోజనాలు పడవేమో అనిపిస్తోంది. మీ కంతగా ఆ భోజనం సహించకపోతే వంటుకోడం మంచిది. వంట అంత సులభమైంది ఇంకొకటి లేదు. కొబట్టి యీ ఉత్తరంలో జతపర్చి సాధారణంగా ఇంట్లో చేసుకొనే కూరలు. పచ్చళ్ళు ఏ విధంగా చేసుకోవాలో, ఏ ఏ పాళ్ళు వెయ్యాలో, పోపులో ఏ దిన్సులు పడాలో, వేటికి నూనె పోపో, వేటికి నేతి పోపో సవిస్తరంగా వ్రాశాను. ఆ విధంగా చేశారా భోజనం అయిపోతుంది. మీ యిబ్బంది తీరుతుంది. అన్నట్టు నే వెళ్లేటప్పుడు మన ఆల్మారాలో జాకెట్టు గుడ్డలు వదిలేశాను. అది కొస్త కుట్టించి పంపించవలెను. మరీ ఏడో నెలనే వచ్చేసినందుకు పాపం మీకు యిబ్బందిగా వుందనుకుంటాను. ఇక్కడ నాకు చాలా సుఖంగానే వుంది. పదిమందీ ఒక్కచోట వున్నామేమో చాలా కులాసాగా జరిగిపోతుంది. వేగవ పట్నవాసం అనడమే కొని, పల్లెటూరు ముందు దిగదుడుపేసుమండీ. వెంకటేశం చెప్పినట్లు యీ గేది పెరుగు ముందు పట్నవాసం అంతా బలాదూర్. మన వేణు ఇక్కడికి వచ్చాక చెట్లుచేమలు ఎక్కడం, గోళీలు, గిల్లి దండ, కోతికొమ్మచ్చులు బాగా ఆడుతున్నాడు. చదువుకు సున్న చుట్టేశాడు. మీరు ఆరోగ్యం కొపాడుకుంటూ తరుచు ఉత్తరం వ్రాయ ప్రార్థన.

మీ శారద.

*　　　*　　　*

శారదా,

నీ ఉత్తరము ప్రేమలేఖేమోనని మోసపోయా. కొని అది యీ మధ్య పత్రికల్లో పడే ప్రశ్నలు సమాధానాల్లా వుంది కొని, ఎంత వెతికినా ఏదీ ఆప్యాయత? ఏది అనురాగం? సాధారణంగా ఆడవాళ్లి ఉత్తరాలు, ప్రత్యేకించి భార్యలు వ్రాసే ఉత్తరాలు అన్నీ యీ రకంగానే వుంటాయి. వాటిలో ఏమాత్రమూ శుభ్రజ్యోత్స్నలు కొని, మధుమాసపు చిరుగాలులు కొని, కోకిల కూజితాలుగాని ఏమాత్రం కనిపించవు. ప్రియురాలి ఎడబాటు భరించలేక యక్షుడు ఎట్లాంటి ప్రేమలేఖలు పంపాడు? ఎట్లాంటి మధురస్మృతులు! మరెల్లాంటి పులకరింపులు! ఒహో హో! ఏంభావ, ఏంభావం, ఏదీ, ఒక్కముక్క, నీ ఉత్తరం అంతా వెదికినా దాన్లో అల్లాంటిదిలేదు. ఎడబాటులో అనురాగం పెరిగినట్లు మరెప్పుడూ అంతగా పెరగదనుకుంటాను శారదా! నాకీ రెండునెల్లూ రెండుయుగాలుగా ఉన్నాయంటే నమ్ముతావా? నీవు, వేణు లేకపోవటంవల్ల యింట్లో ఏవీ ఆ చిరునవ్వులు? ఆ కలకలలు, ఎకసక్కాలు, మైతావులు, సోగకన్నుల చిలిపితనాలు, వేణు అల్లరి పనులు? శారదా నీవు చాలా చప్పనరావాలి.

అన్నట్టు నీవు ఆ వుత్తరంతో పాటు 'సామాన్య వంటదిపిక' పంపిస్తున్నా

జాకెట్టు ఎట్లా కుట్టించాలి. దర్జి దగ్గరికి పట్టుకువెడితే మెడ ఎంత పొడుగు, చెయ్యెంత యిల్లాంటి ప్రశ్నలు వేశాడు. గుండ్రపు మెడా? పలకల మెడా? కొలతలు పంపిస్తే కుట్టించి పంపిస్తాను. వేణుని శ్రద్ధగా చదవమని చెప్పు. వాణ్ణి అదుపు ఆజ్ఞల్లో పెట్టకపోతే ఎట్లా నీ కోసం ఎదురు చూసే.

నీ
శశిధర్.

*　　　*　　　*

పూజ్యశ్రీ గారికి,

ఏమండోయ్ మీ ఉత్తరం మరీ చోద్యంగావుంది. పుష్కరం కొపరం చేసిన తర్వాత హా ప్రియా! హా ప్రాణనాథా! ఎడబాటు సైపనోప! అని కల్లబొల్లి ఉత్తరాలు వ్రాయడానికి నేనేం గుంటపాపనికొదు. అన్నట్టు కోకిల కూజితాలు అంటే గుర్తు కొచ్చింది సుమాండి. ఈ

## ★ కె. వి. సూర్యనారాయణరావు ★

వన్నావు. అదిమాత్రం చేరలేదు. చేరకపోతేం, తస్సాదిసిరి ఆమాత్రం వంటచెయ్యలేమా అని ఓ మంచి సుముహూర్తాన బజారుకువెళ్ళి "అభినవనలభీమపాక శాస్త్ర ప్రకాశిక," 300 పిండివంటకాలు, 500 రకముల కూరలు, 700 రకముల పచ్చళ్ళు వున్నవి పట్టుకువచ్చా. కొని శారదా! నలభీముల్ని పాకశాస్త్రంలో ఓడిద్దామనుకున్న నా ఉబలాటం కుంపటి వెలిగించటంలో జారిపోయింది. ప్రపంచాన్నంతటినీ తన జ్వాలలచే దగ్ధపటలం కొవించే వీతిహోత్రుడు మనల్ని చూసి పారిపోయాడంటే నమ్ముతావా? అగ్నిమీద ఆజ్యము పోసినట్లు అనే సామెత జ్ఞాపకంవచ్చి యింట్లో వున్న నెయ్యి బొగ్గులమీద పోసి వెలిగించాననుకో. నా చేతులో ఓడిపోయాననే అక్కసుకొద్దీ మొన్న అగ్నిహోత్రుడేంచేశాడనుకున్నావ్? భగ భగ మండుతోందికదా అని సత్తుగిన్నె కొలేసి లోపలికి వెళ్లాను ఏమో కూరలు తెద్దామనుకొని. నేవొచ్చేటప్పటికి పాపం మీ అమ్మగారు ఎంతో ఆప్యాయంగా యిచ్చిన గిన్నె రూపం మార్చుకుంది. నా తొలూకు యీ వంటానుభవాల్ని చెప్పాలంటే ఓ బృహత్కథ వ్రాయాలి. అన్నట్లు నీ

చేరకవు కో్ళ పొద్దున్ననుండి సాయంత్రందాకా అదే పనిగా కోయిల మన పెద్ద మామిడి ఎక్కి తెగ కూస్తుంది. మన వేణువున్నాడా వెధవాయ్, దానితో సమానంగా అది కో అంటే వాడు 'కో' అని అరుస్తాడండీ. 'అమ్మా కోయిల్ని మనవూరు తీసుకు వెడదామే. మన వూళ్లో ఒక్క కోయిలా లేదు. యింత బాగా కూస్తుందో, చూడవే' అంటాడు. కోయిల ఇంత బాగా కూస్తుందని నేనూ అనుకోలేదుసుమా. నా మతిమరుపు మండ మీకు పంపిస్తానన్న వంటకొగితం ఆ వుత్తరంతో పంపలేదు. మొన్న వేణుగాడు గాలిపటానికి తోకక్రింద కట్టిన కొగితం చూస్తే నేను వ్రాసినదే. మరిచిపోయాను కొబోలు. మళ్లీ ఉత్తరంతో జతపరుస్తానులెండి. ఇక జాకెట్ల సంగతి. ఆపాలపిట్టరంగు గుడ్డను రొండునెక్, ఆ తోపు గుడ్డను పలకల మెడపెట్టి కుట్టమనండి. అన్నట్టు మన చంటిదానికి ఏమని పేరు పెడ్దామండి. మాంఛి పేరు మీరే ఎన్నాలి. ఇంకెంత! మూడో నెలలో బారసాల చేసుకుని ఐదో నెల వెళ్ళిపోయి వద్దామను

# ★ శారదావాచకము ★

కుంటున్నాను. మీరు జాగ్రత్తగా కాలక్షేపం చేస్తారని తలుస్తాను. ఇట్లు

మీ శారద.

* * *

చిరంజీవి సౌభాగ్యవతి శారదా, శారదాంభోజవదనా, వదనాంబుజే,

ఏమిటి వ్రాయడం నీకు? హర్షుని కవిత్వం మహా కొబ్బరికాయ పాకంలో వుంటే మినప సున్ని, కాకరకాయ కూర, కాబోలు ఆరునెల్లు పెట్టి బుద్ధిమాంద్యం తెప్పించి అంతకంటె కొత్త ఫలభమయిన కవిత్వము వ్రాయించారుట. అటా కాదు. ఆరునెలలు స్వహస్తపాకం చేయిస్తే కవిత్వమంటే పది మైళ్ళు పరిగెత్తును. నీ మాట తీసివెయ్యలేక వంటుకుంటున్నా గాని, యింత కష్టమయిన పని మరొకటి లేదనుకో. ఈ వెధవ పుస్తకం కొన్నానా! దాన్నిండా కొలతలు, తూకాలూను. ఆ ప్రకారమే చేశామనుకో, నోట్లో పెట్టుకోడానికి వీల్లేకుండా వుంది. ఇంకో ఐదు నెలలకు కొనిరావూ? మహ భేషుగ్గా వుంది. Cooking mabe easy hints పంపిస్తానన్నావు, ఎప్పుడు పంపుతావు? ఆ పాతాల పుస్తకంకోసం ఎదురు చూస్తున్నాను. వేణుని అక్కడ హైస్కూలులో చేరిపించు. అన్నట్టు అమ్మాయి పేరు కాదూ వ్రాయమన్నావు? దీనితో ఒక లిస్టు జతపరుస్తున్నాను. దాన్లో నీ యిష్టమొచ్చిన పేరు ఎన్నుకొని చప్పున బారసాల చేసేసుకొని రావలసిందిగా కోరుతున్నాను. అన్నట్టు జాకెట్ల విషయం. పాలపిట్ట రంగు అంటే తెలుస్తేనా (పాలవలె తెల్లనైన పిట్ట.) తోపు రంగంటే అసలే తెలవలేదు. సరి స్తరంగా వ్రాస్తే కుట్టించి తిరుగుటపాలో పంపిస్తాను. నీగురించి కాదు, నాగురించి నానా అవస్థలు పడే—

శశిధర్.

P. S. మనింట్లో పాత గాజుపింగాణీ సామానులు పరలోక ప్రాప్తి జెందినందుకు నీకు తెలపడమైనది.

* * *

ప్రియమైన శశీ,

మిమ్మల్ని చూస్తే కాదు కాదు మీ ఉత్తరాల్ని చూస్తే నవ్వు, జాలికూడా వేస్తోంది. తొమ్మిదిన్నర అవకుండా వేగిరం, వేగిరం అంట్లో ఆడవాళ్ళ కాళ్ళక్రింద నిప్పులు పోస్తారే? ఒక్క మనిషికి పదిగంటలలోపుగా వంట చేసుకోలేరుటండీ. కష్టమే పాపం. ఆఫీసులు మరీ పదిన్నరకే పెట్టారాయిరి. ఆంధ్రరాష్ట్రం వచ్చాక అర్ధణా జీతం పెంచకపోయినా మహామంత్రుల ధర్మమా అని ఒక అరగంట కాలం పెంచారు. ఏదో అభివృద్ధి చూపించవద్దూ? అభివృద్ధి ఆ ఆఫీసులకు వెళ్ళే మొగాళ్ళకు ఎలావున్నా ఇంట్లో వంట చేసే ఆడవాళ్ళకు కత్తిమీద సాము అయింది. ఈమధ్య మా నళిని అందిలెండి గవర్నమెంటు ఆఫీసు ఉద్యోగుల, భార్యల రాయబారం ఒకటి మంత్రి సత్తముల దగ్గరకు తీసుకు వెడదామని. తమ క్రింద పని చేసే ఉద్యోగుల యిక్కట్లు స్వయంగా చూస్తే మొసలికన్నీగోడ్చే ప్రభుత్వం ఆడవాళ్ళ రాయబారాలకు విలువిస్తుందనుకోను. అన్నట్లు మీరు పంపించిన లిష్టులోని పేర్లు నేనూ నళిని జాగ్రత్తగా పరిశీలించాం. నళిని చెప్పినమాట ఏమిటంటారో? మీ ఆయనకు ఒక గాంగు కంట్రాక్టరుతోను, ఒక ఎలిమెంటరీస్కూలు ఉపాధ్యాయునితోనూ, ఒక హాస్పిటల్ నర్సుతోను మంచిస్నేహం వుంది సుమా అని. అయినా అవేం పేర్లండీ? ఆ పేర్లలో ఏ ఒక్క పేరైనా మన అమ్మాయికి పెట్టి పిలవడానికి నోరెల్లా వస్తుందండి? కానియ్యండి, అప్పటికి ఏ మా అమ్మ పేరో పెడదాం. మీకు మతిమరుపు జాస్తి అయినట్లుంది. బారసాల చేసేసుకు రమ్మంటున్నారు. బారసాలకు మీరు రానక్కరలేదనుకున్నారా? బాగుంది విడ్డూరం. ఇప్పటినుండీ అక్కడకు వస్తే పిల్ల పాడైపోతుంది. వచ్చేది వేసంకాలం. వచ్చేటప్పుడు ఊరగాయలు అవీ పెట్టి పట్టుకవస్తాను. కాస్త ఓపిక పట్టండి. వేణు కులాసాగా ఉన్నాడు. వైశాఖంలో బారసాల చేద్దాం. ముందుగా శెలవు పెట్టేరండి. అయ్యోరాత, పాలపిట్ట రంగు అంటే ఆకాశంరంగండి. తోపురంగే తెలియదా, తోపుకుంకుం అంటారూ. రంగులు తెలవకపోతే ఎల్లాగండి. వచ్చేటప్పటికేనా జాకెట్లు కుట్టించండి. మీ

శారద.

* * *

అప్రియవాక్యాంబా,

నీకెన్నిసార్లు చెప్పాను శశీ, గిశీ అనగని నన్ను శారీ, చీరి అంటె ఎంత కోపం! మొగాణ్ణి ఆడపేరు పెటి పిలవడమేమిటి? నాకు ధిలేగా ఒళ్ళుమండుతోందిలే, నీ ఉత్తరం చూసి. ఆడపిల్లల పేరు ఆడవాళ్ళే పెట్టుకోవాలి; లేకపోతే మగవాడు ఎక్కడని కనుక్కుంటాను! సరేకాని నీవింత దామాషాని ఐదునెలలువరకు రాకపోవడం న్యాయమేకదా! అందువల్లనే పాపం మొన్నీమధ్య మా ఆఫీసుకు బదిలీ అయిన ఉమకు ఇల్లు ఎక్కడా దొరక్కపోతే మనింట్లో దిగమన్నా. ఉమది వంటలో సిద్ధహస్తసుమా! పనసకాయ కూర ఉమ చేత్తోనే తినాలి తింటే. నువ్వు పెట్టిన కూర ఒడియాలు వేసిన ఉమ పనసకాయ కూర తింటున్నప్పుడు స్వర్గం ఇక్కడికి ఎంతో దూరం లేదనిపించింది. అన్నట్టు ఈమధ్య రామానుజం, నేను కొత్తగా ఇటలీ నుంచి ఓడలువస్తే చూడడానికి వెళ్లాం. హార్బరులో రామానుజం స్నేహితుడున్నాడు. మమ్మల్ని ఓడలోకి తీసుకువెళ్ళాడు. ఓడ, చూడాలంటే రెండు కళ్ళు చాలవనుకో. ఏం సదుపాయాలూ! ఏం హంగులూ! ఈ ఇళ్లు ఏం యిళ్లు, ఆ ఓడలో వుండే సౌకర్యాల ముందు. నీకు చెప్పకుండా వుండలేకున్నాను. ఓడ కెప్టెన్ రామానుజం స్నేహితుడికి మిత్రరత్నమయ్యాడు, అతగాడి ఉద్యోగరీత్యా! తింటే గార్లే తినాలి వింటే భారతమే వినాలి అన్నదానికి, తాగితే వైనే తాగాలి అని జేర్చాలి. వైన్ అంటే ఏమీ లేదు ద్రాక్ష సారాయి. ఓహో! ఏం రుచి! ఏం రుచి! తప్పంటావా శారదా! ఆ లక్ష్మీవారం దాన్తో ఒదిలితే బాగుండును ఆ దొరగారు. ఇంగ్లీషు డాన్సుకు తీసుకుపొయ్యాడు. ఎక్కడ నేర్చుకున్నాడో కాని రామానుజం అచ్చు దొరలా డాన్సు చేశాడంటే నమ్ము. నన్నా ఆ దొర రంగంలోకి యీడ్చాడంటే, ఆ దొరసానీతో లహో! హీ! అన్నానంటే, నాకే బాగుండలేదు; నీకేమని చెప్పను? ఏదో గతం గతం-అయితే భారసాల ముహూర్తం ఎప్పుడు పెట్టించావ్. వేణుబాబుకు నా ముద్దులు. చిరంజీవి పాపాయికి ఆశీర్వచనములు. అన్నట్లు జాకెట్లు ఉమను కుట్టించమన్నాను.

శశిధర్.


## తెల్ల వెంట్రుకలుండవు

(GOVT REGD).

రంగులనుచూచి మోసపోవద్దు, అది తాత్కాలికము మా సువాసన "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది. 60 సం॥ ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చల్లదనము నిచ్చును. ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు. "జ్ఞాపకశక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు, 12-0-0. సగము నెరసివుంటే ఒక సీసా రు. 6-0-0. 3 సీసాలు రు. 15/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు, 7/- లు 3 సీసాలు రు. 18/- లు పని చేయలేదని ఋజువుపర్చిన పూర్తి సొమ్ము వాపసు చేయబడును. కోరినవారికి సూచీ.

GENERAL LABORATORIES,
(P. W) P. O. Rajdhanwar (H. Bhag.).

ఆర్యపుత్ర

మీకీ ఉత్తరం చాలా ఆలస్యంగా వ్రాసినందుకు క్షమార్హురాలను. మీరేమో సత్య హరిశ్చంద్రులనుకున్నాను. అబద్ధాలు ఆడటం కూడా నేర్చుకున్నారనుమాండి. ఒంటరిగా మగాళ్ళను వదిలివేస్తే ఎన్ని వికారాలు పుట్టాలో అన్నీ పుట్టాయి. మీ ఉపమవంట బాగా ఉంటుందన్నమాట. వెళ్ళవుతే సుఖపడవచ్చులెండి. అవతలమనిషి ఆడా మగా తేల్చకుండా వ్రాయడంలో ఘనులండీ మీరు. మీ రామానుజం భార్య భాగ్యం ఒదిన యీ మధ్యని ఉత్తరం వ్రాసింది. "మీ యింట్లో ఉమామహేశం అనే అబ్బాయి చేరాడు. కుఱ్ఱవాడు చక్కనివాడు. కొత్త అన్నగాని ఆ అబ్బాయిని మా చెల్లెలికి మాట్లాడిరి పెట్టమని వ్రాయమని. ఆ అబ్బాయేనా మీకు స్వర్గానికి దారి చూపించే కూరలు వండి పెట్టిన ఉమ! మీరిద్దరు కొరియర్ తెప్పించుకుంటూ ఎందుకండి అబద్ధాలు. అన్నట్టు మొన్న లక్ష్మీవారం నాతిలో చేద వేశాను: ఆవాళ యిల్లా జరిగిపోయింది వదినా పేరంటాళ్ళతోనూ" అని భాగ్యం ఒదినకు ఉత్తరం వ్రాస్తూ "నీవు ఆనాడు ఎల్లా గడిపావో సవిస్తరంగా ఉత్తరం వ్రాయ" మన్నాను. "ఆనాడు మేం సింహాచలం వెళ్ళి మధ్యాహ్నం పన్నెండు గంటలకు వచ్చాం. మేమిద్దరమూ సాయంత్రం దాకా కాళ్ళు కదపలేక మంచాలు మీద నేవున్నాం, ఏం చెప్పను వదినా," అంటోవాపోయింది భాగ్యం వదిన. అయితే మీ ఓడ ప్రయాణం అంతా ఊహాగానమేనా; అయినా విదేశీ సరుకు కొత్త శరీరానికి మంచిదేలెండి. మళ్లా ఎప్పుడేనా రష్యానుంచి ఓడలువచ్చినప్పుడు ఓడాక్క ప్రుచ్చుకోండి. కోతలు కోసినా నమ్మాలండీ! మీరు ఏ విధంగానూ పాడవలేరని నానమ్మకం. పాడవడానికీ, ఆడవాళ్ల వెంటపడడానికి ఓవిధమైన తెగువ వుండాలి. నాకు తెలుసుగా మీసాహసం! మనమ్మాయి చూడండి, ఎంచక్కా ఉందో, నువ్వుపువ్వు నవ్వులాంటి ముక్కుండీదానిది. మీ కుమార రత్నం నామాట వినటం లేదు. మా అక్కయ్యగారి పనసతోట, మామిడితోట విరగకాసింది: మీ పుత్రశ్రీ ఆ తోటలో పళ్ళన్నీ ఖాళీ అయే వరకూ యిక్కడ నుండి కదలడట. అన్నట్లు శ్రీమామగారు వైశాఖ శుద్ధ విదియనాడు భారసాలముహూర్తముందంటున్నారు. అత్తగారు "పాపం వెఱ్ఱి నాగన్న ఏం అవస్తపడుతున్నాడో" అని మీకోసం బెంగపెట్టుకున్నారు. పాపాయికి యీ పల్లెటూరు బాగా పడిందండి. అదిగో అప్పుడే ఆకిడగాగు కార్, కేర్ మంటోంది; వస్తాను. మీరో నెల సెలవు పెట్టి రాకూడదూ! మీకోరకు ఎదురుచూసే

శారద. ★

